జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

నిజామాబాద్ సోమవారం 15 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 132 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ, భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# చదువు కొనాల్సిందేనా ‘?



ప్రైవేటు విద్యపై ప్రజల మోజు

పేద,మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షగా ప్రైవేటు విద్య.

ఎల్ కే జీ నుండే లక్షల్లో డొనేషన్‌లు ఫీజులు ఉన్నతచదువులులిచదివించూ’ కొనే స్తోమత లేక సామాన్యుడి నేల చూపు చదువులికొనడంలితప్పని సరి

పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతున్న విద్యా వ్యవస్థ ఒకప్పుడు “విద్య హక్కు”గా భావించిన సమాజం, ఇప్పుడు “విద్య ఒక వ్యాపారం”గా మారుతోందనే విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నారుల ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి దశలోనూ భారీ ఫీజులు, డొనేషన్లు, అదనపు ఖర్చులు తల్లిదండ్రులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయి. “చదువు కొనాల్సిందేనా?” అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య కుటుంబాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## భీమ్‌గల్ అభివృద్ధిపై కాంగ్రెస్ నిర్లక్ష్యం



మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మూడు నెలల్లో 100 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తానని చెప్పి ఇప్పటికి నాలుగు నెలలై మాట తప్పిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వంద పడకల ఆసుపత్రిని నెల రోజుల్లోగా ప్రారంభించకుంటే మహేష్ కుమార్ గౌడ్ ను,కాంగ్రెస్ నాయకులను భీమ్‌గల్ ప్రజలు తిరగనియ్యరు రెండున్నర ఏండ్లయినా పూర్తికాని మిగిలిన 25% ఆసుపత్రి పనులు..బీఆర్ఎస్ హయాంలోనే 75% ఆసుపత్రి పనులు పూర్తి.

## మనిషిని మనిషిని కలిపే మానవతా బంధమే రక్తదానం



గర్భిణి కి సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

# నేటి నుంచి మోగనున్న బడిగంట



ఉమ్మడి జిల్లాలో తెరుచుకోనున్న పాఠశాలలు



**కామారెడ్డి**

వేసవి సెలవులు ముగిశాయి. నేటి నుంచి బడిగంట మోగనున్నది. నిన్న, మొన్నటి వరకు ఆటపాటలు, వేసవి శిబిరాలతో బిజీగా గడిపిన విద్యార్థులు నేటి నుంచి బడిబాట పట్టనున్నారు. తమ పిల్లలను పాఠశాలలకు పంపించడానికి తల్లిదండ్రులు సిద్ధమవుతున్నారు. ఉత్సాహంగా, రెట్టించిన ఆసక్తితో పిల్లలు పాఠశాలలకు వెళ్లేలా మానసికంగా సన్నద్ధం చేస్తున్నారు. సోమవారం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో అమ్మమ్మ, బంధువుల ఇండ్లకు వెళ్లిన చిన్నారులు ఇక ఆట పాటలకు గుడ్‌బై చెప్పి పాఠశాలలకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. సోమవారం అమావాస్య కావడంతో మొదటిరోజు పాఠశాలలకు తమ పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సిద్ధంగా ఉన్నారా లేదా? అనేది చూడాలి. పాఠశాలల పునః ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కామారెడ్డి డీఈవో మల్లికార్జున్ తెలిపారు.

**పలు పాఠశాలల్లో సమస్యల తిష్ట**

బడులు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో సమస్యలు తిష్టవేశాయి. కొన్ని పాఠశాలలు ఇప్పటివరకు శుభ్రం చేయకపోవడం గమనార్హం. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే దానిని తొలగించాలని కోరుతున్నారు.

# మనిషిని మనిషిని కలిపే మానవతా బంధమే రక్తదానం

**గర్భిణి కి సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు**




**కామారెడ్డి ప్రతినిధి జూన్ 14. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గౌతమి (28) గర్భిణీకి ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఎల్లారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోప్కే నాగరాజు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 12 కోట్ల యూనిట్ల రక్తం ప్రపంచవ్యాప్తంగా రక్తదాతలు అందజేస్తున్నారని,ప్రతిరోజు 3 లక్షల 20వేల యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని,తల సేమియా బాధిత చిన్నారులకు 15 రోజులకు వారి జీవితాంతం అవసరమవుతుందని, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేరని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చే రక్త దాతలు లేకపోతే ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎదగాలని అన్నారు. రెడ్ క్రాస్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ల సంయుక్త ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.రక్తదాత గోప్కే నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమయ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నర్సులను గ్లామర్ కోసం కాదు.. ప్రాణాలు కాపాడే దేవతలుగా చూడండి! మియాపూరం శశి కాంత్



**బాన్సువాడ ఆర్ సి జూన్ 14 ప్రజా జ్యోతి** ఒక రోగి ప్రాణం ప్రమాదంలో ఉన్నప్పుడు మొదట పరుగెత్తి వచ్చే వ్యక్తి ఎవరంటే రాత్రంతా నిద్ర మానుకుని రోగి పరిస్థితిని గమనించే వ్యక్తి ఎవరు? డాక్టర్ వెళ్లిపోయిన తర్వాత కూడా గంటల తరబడి రోగి పక్కనే నిలబడి సేవ చేసే వ్యక్తి ఎవరు? ఈ ప్రశ్నలకు సమాధానం ఒక్కటే.. నర్స్. అయితే సమాజం నిజంగా నర్సులను ఆ గౌరవంతో చూడడం లేదన్నారు ఇప్పటికీ వారిని కొన్ని పాత అభిప్రాయాలు, సినిమాల్లో చూపించే గ్లామర్ కోణం ద్వారానే అంచనా వేస్తోందన్నారు. నర్సుల పట్ల సమాజం వ్యవహరిస్తున్న నర్సులను కేవలం అందం, యూనిఫామ్, గ్లామర్ కోణంలో చూపించే ధోరణి పెరుగుతోందని, వారి నిజమైన సేవలను చాలా మంది గుర్తించడం లేదని శశి కాంత్ పేర్కొన్నారు. నర్సుల యూనిఫామ్ కంటే వారి సేవే ముఖ్యమైనది" అన్న మాట. ఒక వ్యక్తి ప్రాణం నిలబెట్టడానికి రోజుకు 12 గంటలు, 16 గంటలు పనిచేసే నర్సుల గురించి మాట్లాడేటప్పుడు వారి దుస్తుల గురించి కాకుండా వారి సేవల గురించి మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు ఆయన ప్రస్తావించిన మరో కీలక అంశం వేతనాలు. అనేక ఆసుపత్రుల్లో నర్సులు ఎదుర్కొంటున్న తక్కువ జీతాలు, అధిక పని గంటలు, మానసిక ఒత్తిడి గురించి సమాజం పెద్దగా మాట్లాడటం లేదని ఆరోగ్య రంగానికి చెందిన పలువురు నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారన్నారు ఒకవైపు ప్రాణాలను కాపాడే బాధ్యత.. మరోవైపు కుటుంబాలకు దూరంగా షిఫ్ట్ డ్యూటీలు.. అయినప్పటికీ వారికి దక్కాల్సిన గుర్తింపు పూర్తిగా రావడం లేదనే చర్చ ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే కరోనా మహమ్మారి సమయంలో ప్రపంచం మొత్తం ఒక నిజాన్ని చూసింది. డాక్టర్లతో పాటు నర్సులు కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించారు. కుటుంబ సభ్యులను నెలల తరబడి చూడకుండా ఆసుపత్రుల్లోనే ఉండి వేలాది మంది ప్రాణాలను కాపాడారు. అప్పుడు వారిని "హెల్త్‌కేర్ హీరోలు" అని కొనియాడిన సమాజం.. ఈరోజు కూడా అదే గౌరవాన్ని కొనసాగిస్తున్నదా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. మీడియాలో మరో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. నర్సుల వృత్తిని ఇప్పటికీ చాలామంది తక్కువగా అంచనా వేస్తున్నారా? వారి పని కేవలం డాక్టర్‌కు సహాయం చేయడమేనా? లేక రోగి చికిత్సలో సమానమైన బాధ్యత వహిస్తున్నారా? అనే అంశాలపై వేలాది మంది తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో రోగి కష్టాల్లో ఉన్నప్పుడు అతని పక్కన ఎక్కువ సమయం గడిపేది నర్సే అని మందు వేయడం నుంచి మానసిక ధైర్యం చెప్పడం వరకు అనేక బాధ్యతలు నిర్వర్తించే ఈ వృత్తికి మరింత గౌరవం, మెరుగైన వేతనాలు, సరైన పని పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇక నర్సులను కేవలం యూనిఫామ్‌తో కాదు.. వారి సేవాభావంతో చూడాలని మియాపూరం శశి కాంత్ వారి గురించి అభిప్రాయ పడ్డారు. ఇది విశ్లేషణ. ఇది కేవలం సమాజం ఆలోచించాల్సిన విషయమన్నాడు

డాక్టర్లతో సమానంగా నర్సుల సేవలకు సమాజంలో గౌరవం లభిస్తున్నదా అని అన్నారు తక్కువ జీతాలు, అధిక పని భారం మధ్య పనిచేస్తున్న నర్సులకు మరింత గుర్తింపు అవసరమా .. మియాపూరం శశి కాంత్ ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రాణాలు కాపాడే నర్సులకు గౌరవం ఎందుకు దక్కడం లేదని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నతన్నారు.

# చదువు' కొనాల్సిందేనా '?

**ప్రైవేటు విద్యపై ప్రజల మోజు**

**పేద,మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షగా లి ప్రైవేటు విద్య.**

**ఎల్ కే జీ నుండే లక్షల్లో డొనేషన్ లు ఫీజులు**

**ఉన్నతచదువులులిచదివించూ' కొనే స్తోమత లేక సామాన్యుడి నేల చూపు**

**చదువులికొనడంలితప్పని సరి**







**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్15:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతున్న విద్యా వ్యవస్థ ఒకప్పుడు "విద్య హక్కు"గా భావించిన సమాజం, ఇప్పుడు "విద్య ఒక వ్యాపారం"గా మారుతోందనే విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. చిన్నారుల ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు ప్రతి దశలోనూ భారీ ఫీజులు, డొనేషన్లు, అదనపు ఖర్చులు తల్లిదండ్రులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయి. "చదువు కొనాల్సిందేనా?" అనే ప్రశ్న ఇప్పుడు సామాన్య కుటుంబాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు అడ్మిషన్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుస్తకాలు, యూనిఫాంలు, ట్రాన్స్‌పోర్ట్, హాస్టల్ ఫీజులు, ప్రత్యేక కోచింగ్‌ల పేరుతో అదనపు భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అప్పులు చేసి అయినా చదివించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు చెబుతున్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ప్రొఫెషనల్ కోర్సుల ఫీజులు సాధారణ కుటుంబాలకు అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు పరిమితంగా ఉండటంతో చాలామంది ప్రైవేట్ విద్యాసంస్థల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే అక్కడి ఫీజులు చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని విద్యావేత్తలు అంటున్నారు. ప్రతిభ ఉన్నా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎంతోమంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నాణ్యమైన ఉచిత విద్యను మరింత బలోపేతం చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. "విద్య అమ్మకపు వస్తువా..? లేక ప్రతి ఒక్కరికీ అందాల్సిన హక్కా..?" అనే ప్రశ్నకు సమాధానం కోసం సమాజం ఎదురుచూస్తోంది.

## పాఠశాల భవనంలోకి ఎంపీడీవో కార్యాలయం

**మూడు బిల్డింగుల్లో 2 కార్యాలయానికి,**

**అంగన్‌వాడీకి..**

**మరి పాఠశాల పరిస్థితేంటి..?**

**పెంచికల్‌పేట్ :** పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని ఎలపల్లి ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలకు మూడు భవనాలున్నాయి. రెండు భవనాల్లో పాఠశాల.., మరో భవనంలో అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతున్నది. పాఠశాలలో నుంచి 5వ తరగతి వరకు దాదాపు 45 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు దాదాపు 25 మంది, ఒక టీచర్, ఆయా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలకు 40 ఏండ్ల చరిత్ర ఉన్నది. అయితే నాలుగు రో జుల క్రితం హుటాహుటినా ఎంపీడీవో కార్యాలయంగా మార్చారు. రెండు భవనాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఒక భవనంలో పంచాయతీ విభాగం ఎంపీడీవో, మరో భవనంలో ఎన్ఆర్ఈజీఎస్ విభాగం ఏపీవో కార్యకలాపాలు సాగిస్తున్నారు. రెండు విభాగాలు కలిసి దాదాపు 10 మంది సిబ్బంది తోపాటు, 12 మంది పంచాయతీ కార్యదర్శులు, 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం ప్రజా అవసరాలు, సమస్యలతో వచ్చే జనాలతో కార్యాలయం సందడితో నిండిపోతున్నది. ఇలా ఉండే ఈ ఆవరణలో పాఠశాల నిర్వహణ సాధ్యమవుతుందా..? అధికారులు భవన సమస్యలను తీర్చి అకడే సర్దుబాటు చేస్తారా..? లేక సంజీవనగర్ ప్రాథమిక పాఠశాలలోని గదులకు తరలిస్తారా..? అనే సందేహంలో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానోపాధ్యాయుడికి సమాచారం ఇవ్వకుండానే ఎంఈవో రమేశ్ బాబు పాఠశాలలోని సామగ్రిని పక భవనంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించి, మౌఖిక ఆదేశాలతో ఎంపీడీవో కార్యాలయాన్ని పాఠశాలలోకి అనుమతించారని పలువరు అంటున్నారు. ఎలపల్లి ప్రాథమిక పాఠశాలను సంజీవనగర్ పాఠశాలలోకి తరలించే ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు సమాచారం

## పెద్దవాల్గొట్ లో వాహనాల తనిఖీలు



**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 14** సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గి ర్ని చౌరస్తా వద్దా సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్ఐ రామకృష్ణ వాహనదారులు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, సూచించారు అలాగే మైనార్లకు వాహనాలు ఇవ్వద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ లో రాకేష్, సుధాకర్ పాల్గొన్నారు

# మనిషిని మనిషిని కలిపే మానవతా బంధమే రక్తదానం

గర్భిణి కి సకాలంలో ఏ నెగిటివ్ రక్తం అందజేత

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 14** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న గౌతమి (28) గర్భిణీకి ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తాన్ని ఎల్లారెడ్డికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోప్కే నాగరాజు మానవతా దృక్పథంతో స్పందించి రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా యువత రక్తదానానికి ముందుకు రావాలని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 12 కోట్ల యూనిట్ల రక్తం ప్రపంచవ్యాప్తంగా రక్తదాతలు అందజేస్తున్నారని,ప్రతిరోజు 3 లక్షల 20వేల యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని సకాలంలో రక్తం దొరకకపోవడంతో ఎంతోమంది ప్రాణాలను కోల్పోతున్నారని,తల సేమియా బాధిత చిన్నారులకు 15 రోజులకు వారి జీవితాంతం అవసరమవుతుందని, వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేరని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చే రక్త దాతలు లేకపోతే ఎంతోమంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరగాలని అన్నారు. రెడ్ క్రాస్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ల సంయుక్త ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.రక్తదాత గోప్కే నాగరాజుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమయ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## జిల్లా పద్మశాలి సర్వసభ్య సమావేశానికి భారీగా తరలివెళ్లిన బాన్సువాడ పద్మశాలీలు



**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 14 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా పద్మశాలి సంఘం సర్వసభ్య సమావేశం (మనోహరం)కు బాన్సువాడ డివిజన్‌కు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు భారీ సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘం బలోపేతం, సభ్యుల ఐక్యత, సామాజిక అభివృద్ధి, పేద విద్యార్థుల విద్యా ప్రోత్సాహం, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం వంటి కీలక అంశాలపై చర్చించారు. సమాజ అభ్యున్నతికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటీవల జిల్లాలో వివిధ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు మరియు ఇతర పదవుల్లో ఉన్న పద్మశాలి సంఘ సభ్యులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, గూడ శ్రీనివాస్, చందుపట్ల నారాయణ, రామచందర్, నరహరి, బాలకృష్ణ, బాలరాజ్, లక్క శ్రీనివాస్, సుంకి శ్రీను, కౌన్సిలర్లు జంగం రాజు, మహేష్, శ్రీకాంత్, హోటల్ సాయిలు, గంగారం, పండరి, జంగం శ్రీను, అందె రాజు, సాదు సాయిలు, బీంరాజ్, జీవన్, యోగేష్, శ్రీధర్, రమణ, ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశం పద్మశాలి సంఘ సభ్యుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలిచిందని పాల్గొన్న సభ్యులు పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో చలామణి అవుతున్న సదరం క్యాంప్ తేదీల పోస్టర్ తప్పుడుది

**- జిల్లా డిఆర్డిఓ స్పష్టీకరణ**

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 14. (ప్రజాజ్యోతి)** సోషల్ మీడియాలో "జూన్ 14, 15, 21, 22 తేదీలలో జిల్లా ఆస్పత్రి, కామారెడ్డిలో సదరం క్యాంపులు" అని ప్రచారంలో ఉన్న పోస్టర్ అధికారికమైనది కాదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి స్పష్టం చేశారు.




ఇది తప్పుడు సమాచారమని, ప్రజలు ఎవరూ కూడా ఇలాంటి పోస్టర్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. అధికారిక సమాచారం ఇలా మాత్రమే అందుతుంది:

సదరం క్యాంపుల తేదీలు, స్థలం, సమయం వివరాలను దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ మొబైల్ నంబరుకు మాత్రమే ఎస్ఎంఎస్ ద్వారా మరియు నేరుగా ఫోన్ కాల్ ద్వారా తెలియజేయడం జరుగుతుంది. ఇలాంటి తప్పుడు సమాచారాన్ని సృష్టించి, ప్రచారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఆర్డిఓ హెచ్చరించారు. ప్రజలు అధికారిక సమాచారం కోసం మాత్రమే వేచి ఉండాలని, ఎలాంటి అనుమానాలుంటే జిల్లా డిఆర్డిఏ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## పెద్దవాల్గొట్ లో వాహనాల తనిఖీలు

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 14** సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గి ర్ని చౌరస్తా వద్దా సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్ఐ రామకృష్ణ వాహనదారులు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, సూచించారు అలాగే మైనార్లకు వాహనాలు ఇవ్వద్దని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు ఈ వాహన తనిఖీల్లో కానిస్టేబుల్ లో రాకేష్, సుధాకర్ పాల్గొన్నారు

## ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయలు కల్పించాలి... బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ..




**ప్రజా జ్యోతి. బోధన్ జూన్ 14...**బోధన్ పట్టణంలోని పీఆర్టియు భవన్ లో విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఎన్.బాల్ రాజ్, ఎం డి. మోషిన్ లు మాట్లాడుతూ నేటి నుండి నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నందున ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చూడాలన్నారు. అలాగే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫారాలు వెంటనే సకాలంలో అందించాలని కోరారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విటన్నిటిని విద్యాశాఖ అధికారులు ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా డివిజన్ లో ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్య బోధన నిర్వహించాలని తెలిపారు. ప్రతి తరగతికి సరిపడా కామన్ ఫీజులు మాత్రమే తీసుకోవాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలను విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు, బూట్లు లాంటి అమ్మకాలు పాఠశాలల యాజమాన్యాలు జరుపకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎక్కడ సమస్యలు తలెత్తిన విద్యార్థి సంఘాలుగా మేము ఎప్పటికప్పుడు ఎదిరిస్తూ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు తల్లారి సంజయ్, డి. కిరణ్,రాజన్న, మోహన్, ప్రశాంత్, రాజు లు పాల్గొన్నారు.

## ధర్నా ను విజయవంతం చేయాలి...

**ప్రజా జ్యోతి.బోధన్ జూన్ 14...** పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్కూలు ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ ముందు నేడు హైదరాబాద్ నగరంలో చేపట్టే ధర్నాలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పి. డి. ఎస్. యు. జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్ ఆదివారం పిలుపునిచ్చారు. 2026-27 విద్యా సంవత్సరం జూన్ 15న ప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు వ్యతిరేకంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పాఠశాలల బకాయిలను విడుదల చేయాలని, ఫీజులను నియంత్రణ చట్టాన్ని తీసుకొచ్చి



పకడ్బందీగా అమలు చేయాలని,గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని,మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయం చేసుకోవడం జరిగిందనీ ధర్నాకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఆర్ గౌతమ్ కుమార్ పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 23 వేల ప్రభుత్వ బడులను మూసివేస్తామని బహిరంగంగా ప్రకటించడం ఇంతకన్నా సిగ్గుచేటుకరం మరొకటి లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడే రెండున్నర సంవత్సరాల దాటిన ఇప్పటికీ విద్యాశాఖ మంత్రి నియమించకపోగా ప్రభుత్వ వ్యవస్థను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పయ్య పాలనే కుట్ర దాగి ఉన్నదని వారు ధ్వజమెత్తారు. ప్రభుత్వ బడుల మూసివేతను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## కొండూరు వంతెన పై రక్షణ రైలింగ్ లు ఏర్పాటు చేయాలని ప్రయాణికుల విజ్ఞప్తి

**సిరికొండ( ప్రజా జ్యోతి )జూన్ 14** సిరికొండ మండలం కొండూరు గ్రామంలో గత ఏడాది భారీ వర్షాలకు కప్పల వాగు పై నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి వర్షాలకు దెబ్బతినంగా తాత్కాలికంగా మొరం పోసి మరమ్మతులు చేపట్టారు. అయితే వంతెనకు ఇరువైపులా రక్షణ రైలింగ్




లేకపోవడంతో బ్రిడ్జిపై నుండి వెళ్తున్న వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు చిన్నపాటి వర్షానికి సైడ్ పోసిన మొరం కొట్టుకపోవటం వాహనదారులకు ప్రమాదం ఉందని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు రక్షణ రైలింగ్ ఏర్పాటు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు

## చేగువేరా స్ఫూర్తి తో జెన్ -జీ యువత ఉద్యమాలను నిర్మించాలి - ఎస్ఎఫ్ఐ




ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో చే 98 వ జయంతి నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జూన్, 14:ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) జిల్లా కార్యాలయంలో చేగువేరా 98వ జయంతి నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు గారు చేగువేరా కు పూల దండ వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ చేగువేరా పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పై పోరాటాలను నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా చేగువేరా చిన్ననాటి నుండి ఆస్తమాతో బాధపడుతూ లాటిన్ అమెరికా దేశాలను కలయతిరిగి స్వతంత్రాన్ని అందించిన మహా నేత చేగువేరా అని కొనియాడారు. అదేవిధంగా చేగువేరా ఎంతో మంది యువతకు ఆదర్శమని ఆయన అడుగుజాడల్లో నడిచి ఈ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగానికి వ్యతిరేకంగా జెన్ - జీ లు ఉద్యోగాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించాలి అని అన్నారు. అప్పుడే చేగువేరా ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన వాళ్ళం అవుతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చక్రీ, యూనివర్సిటీ అధ్యక్షులు వినీత్, జిల్లా నాయకులు రాజు, సుజిత్, సుశాంత్, రాహుల్, ప్రసాద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిపేటలో కత్తిపోట్ల కలకలం.

యువకుడిపై కత్తి,రాడ్లతో ప్రాణాపాయ దాడి.
నిజామాబాద్ ఆసుపత్రికి క్షతగాత్రుడు
ఐదుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.





**(?నందిపేట్ ప్రజాజ్యోతి :)** నందిపేట్ మండల కేంద్రంలో పట్టపగలే దారుణం చోటుచేసుకుంది. ఓ యువకుడిపై కొందరు మారణాయుధాలతో విరుచుకుపడిన ఘటన స్థానికంగా భయాందోళనలు సృష్టించింది. నందిపేట్ గ్రామ ?రాజ్‌నగర్‌కు చెందిన పెయింటర్ షేక్ నయీం (30)పై ఆదివారం ఉదయం కత్తులు, ఇనుప రాడ్లతో మూక ఉమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దారుణంలో బాధితుడి తల, చేతులు, కడుపు లో తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ అత్యవసర చికిత్స అందుతోంది. ?బాధితుడి వదిన వసీమ బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. షేక్ తారిఖ్, తాహెర్, సాజిద్, షాహిద్, గాలిబ్ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై వినయ్ వెల్లడించారు. పాత కక్షల నేపథ్యంలోనే ప్రతీకారంతో ఈ దాడికి పాల్పడినట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. దాడికి దారితీసిన అసలు కారణాలు, ఇతర పూర్తి విషయాలు పోలీసుల లోతైన దర్యాప్తులో తెలియాల్సి ఉంది. నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి...





**డిచ్ పల్లి ప్రజాజ్యోతి జూన్ 14:** డిచ్ పల్లి మండలం సుద్దపల్లి సీఎంసీ వద్ద తెల్లవారుజామున ఒకటి గంటల ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. 44వ జాతీయ రహదారిపై బైక్ కారును వెనుకనుంచి ఢీకొనడంతో బైక్ అదుపు తప్పి పడిపోగా మృతి చెందారు..ఈ ప్రమాదం సుద్దపల్లి నుండి నిజామాబాద్ వెళ్తుండగా చోటుచేసుకుంది.. రామ్ ధనుష్ చనిపోగా,తేజ చికిత్స పొందుతూన్నాడు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...

## గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు క్రికెట్ కీట్ల పంపిణీ

**రుద్రూర్, జూన్ 14(ప్రజాజ్యోతి):** కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం రుద్రూర్ మండలంలోని పలు గ్రామాల యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.రుద్రూర్,అంబం, రాణంపల్లి,అక్బర్‌నగర్ గ్రామాలకు చెందిన యువకులకు క్రికెట్ కిట్లను అందజేసి క్రీడలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువత



క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ట్రస్ట్ తరఫున క్రికెట్ కిట్లను అందజేశారు.క్రీడా సామగ్రి అందుకోవడం పట్ల యువకులు హర్షం వ్యక్తం చేస్తూ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం సభ్యులు ముదునూరి కృష్ణంరాజు, కటిక రామరాజు,నాగారం చిన్న సాయిలు,బేగరి వినోద్ కుమార్, ఆలపాటి హరికృష్ణ,ప్రశాంత్ గౌడ్, ఏముల గజేందర్,పార్వతి మురళి,వడ్ల సాయినాథ్, బోజిగొండ అనిల్,చుండూరి రవితేజ,కుర్లెపు గంగాధర్,రేపల్లి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నాగిరెడ్డిపేట్,జూన్14(ప్రజాజ్యోతి);** నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజగల్ల యాదగిరి ఉపాధ్యక్షులుగా కుంటోల్ల సాయిలు (స్వామి దాస్ ) ప్రధాన కార్యదర్శిగా కర్రోళ్ళ శ్రీను,కోశాధికారిగా కర్రోళ్ల పద్మారావు, జాయింట్ సెక్రెటరీగా కుంటోళ్ల శ్రీను, సలహాదారులుగా రాజగాళ్ల పద్మారావు, రాజగాళ్ల గోపాల్, కర్రోళ్ల బాబు, కుంటోళ్ల దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుంటోళ్ల యాదయ్య, సామాజిక కార్యకర్త యాదగిరి, రాజగల్ల గోపాల్,కుంటోళ్ల రవి, కర్రోళ్ల రాములు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మెగా రక్తదాన శిబిరం




**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 14** బీబీపేట్ మండల కేంద్రంలో గల శ్రీ భక్త మార్కండేయ మందిరం ఆవరణలో ఆదివారం రోజున స్థానిక పద్మశాలి సంఘ నిర్వహణలో జీవన జ్యోతి సేవా సంఘం ట్రస్ట్. కే బీ ఎస్ బ్లడ్ సెంటర్ కామారెడ్డి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి రక్తదాన శిబిరానికి భారీ స్పందన ఏర్పడింది. ఇట్టి శిబిరంలో వైద్యులు డా. జీవన్, భాస్కర్, సచిన్ వారి ఆధ్వర్యంలో 60 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ వంతు మానవత సేవకు నిలబడ్డారు.ఇట్టి రక్త దానంలో మొదటగా పాల్గొన్న 50 మంది యువకులకు జీవన జ్యోతి సేవా సంగం ట్రష్టు తరఫున ఉచితంగా హెల్మెట్ లు పంపిణి చేసి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సంఘం డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన యువకులు తగు సమయాలలో రక్తదానం చేయడం వల్ల వారికి ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదం ఉండదని ,ఈ రక్త దానం వల్ల ఎంతో మందికి పునర్జన్మ ప్రసాధిస్తున్నారని, ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న సందర్భంలో రక్తం లభించక ఎందరో ప్రాణాపాయ స్థితికి వెళుతున్నారని వారికి అవసరమైనప్పుడు ఈ రక్తాన్ని అందజేసి వారి ప్రాణాన్ని కపడుతున్నారని వివరించారు.అనంతరం ఈ శిబిరం విజయవంతం కావడానికి విశేషంగా కృషి చేసిన సంఘ సభ్యుడు మామిడాల రమేష్ ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆంకాలపు నరేందర్ ,ఉపాధ్యక్షులు చింతకింది వేణు ,సంఘ ప్రతినిధులు సిరిగాద బాలరాజు ,బింగి పెంటప్ప ,దుడుగు సంతోష్ ,బత్తిని జనార్దన్ ,చింతల లింగం మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక

--కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా అమృత-రాజు




**సదాశివనగర్, జూన్ 14(ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా అమృత-రాజు ఎన్నికైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్ల మహిపాల్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ లింగంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అమృత-రాజును ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ ఎన్నిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ఆదేశానుసారం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్ ఉప సర్పంచ్ చంద్రావు. మాజీ సర్పంచ్ గుండెలి సాయిలు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్యాంబాబు. మండల సీనియర్ నాయకులు కోతి దేవారెడ్డి. గ్రామ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరల్ తాండలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**గాంధారి, జూన్ 14 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్ తండాకు చెందిన లకావత్ శాంతకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.20,000 చెక్కును స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, అవసరమైన సమయంలో సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సీ రవీందర్, గ్రామ అధ్యక్షుడు బస్సీ బంతీయ,హత్త, ధరావత్ సక్రాం, బస్సీ ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# భీమ్‌గల్ అభివృద్ధిపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

**ప్రజాజ్యోతి, భీమ్గల్ జూన్ 14** మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల కోసం మూడు నెలల్లో 100 పడకల ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభిస్తానని చెప్పి ఇప్పటికి నాలుగు నెలలై మాట తప్పిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వంద పడకల ఆసుపత్రిని నెల రోజుల్లోగా ప్రారంభించకుంటే మహేష్ కుమార్ గౌడ్ ను,కాంగ్రెస్ నాయకులను భీమ్‌గల్ ప్రజలు తిరగనియ్యరు రెండున్నర ఏండ్లయినా పూర్తికాని మిగిలిన 25% ఆసుపత్రి పనులు..బీఆర్ఎస్ హయాంలోనే 75% ఆసుపత్రి పనులు పూర్తి. రాష్ట్ర ప్రజలను అనేక హామీలతో మభ్యపెట్టి ఓట్లు దండుకొని మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాటలోనే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భీమ్‌గల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బస్ డిపోలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం..మూలనపడ్డ అభివృద్ధి పనులు

బడా భీమ్‌గల్ బ్రిడ్జి కొట్టుకుపోయి ఏడాది దాటినా పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్ మంజూరు చేసిన రూ. 11.5 కోట్ల సీసీ రోడ్ల పనుల పూర్తి పై కాంగ్రెస్ కాలయాపన గెలిచినా ఓడినా ప్రజల పక్షానే బి ర్ యస్

మిగిలిన పనులు పూర్తి చేయకుంటే ప్రజల తో కలిసి పోరాటం తప్పదు **మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

భీమ్‌గల్: భీమ్‌గల్ లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై చేపట్టిన, ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిపోయిన పలు అభివృద్ధి పనులపై బాల్కొండ శాసనసభ్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు.

భీమ్‌గల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించి గత దీ=ూ ప్రభుత్వం హయాంలో నిధులు మంజూరై 75 శాతం పనులు పూర్తి చేయగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర ఏండ్ల నుండి 25 శాతం పనులు కుడా చేయకుండా ఆగిపోయిన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు మరియు మున్సిపల్ ఎలక్షన్ ల ముందర ఓట్లకోసం కాంగ్రెస్ ప్రభుత్వం భీంగల్ మున్సిపాలిటీ లో కంకర పోసి వదిలేసిన రోడ్లను, కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురి బస్ డిపోను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం భీంగల్ రాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని, కాంగ్రెస్ నాయకుల అబద్ధపు హామీలను ఆయన తీవ్రస్థాయిలో ఎండగట్టారు. భీమ్‌గల్ మరియు చుట్టుపక్కల మండలాల పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం స్థానికంగానే అందాలనే సంకల్పంతో, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్, అప్పటి వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావులను ఒప్పించి రూ. 35 కోట్లతో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించానని ఎమ్మెల్యే వేముల గుర్తుచేశారు.



ఇందులో రూ. 22 కోట్లు బిల్డింగ్ నిర్మాణానికి, రూ. 5 కోట్లు వైద్య పరికరాల కొనుగోలుకు, రూ. 8 కోట్లు పన్నుల నిమిత్తం కేటాయించడం జరిగిందన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తాము అధికారంలో ఉండగా 16 కోట్లతో 75 శాతం బిల్డింగ్ పనులను పూర్తి చేసి, కాంట్రాక్టర్‌కు రూ. 13 కోట్ల బిల్లులు కూడా ఇప్పించామని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలసందర్భంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ భీమ్‌గల్ ప్రజలను మభ్యపెడుతూ.. తమను గెలిపిస్తే మూడు నెలల్లో రూ. 5 కోట్లు ఇప్పించి ఆసుపత్రిని తెరిపిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు.ఫిబ్రవరి 14న ఎన్నికల ఫలితాలు వచ్చి ఇప్పటికే నాలుగు నెలలు కావచ్చినా (జూన్ 14) మిగిలిన 25 శాతం పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగే మహేష్ కుమార్ గౌడ్ కూడా మాట తప్పారని విమర్శించారు.

కాబట్టి ఇప్పటికైనా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయడానికి జూలై 14 వరకు మరో నెల రోజులు గడువు ఇస్తున్నామని, ఆలోగా ఆసుపత్రిని ప్రారంభించకుంటే భీంగల్ లో మహేష్ కుమార్ గౌడ్‌ను,కాంగ్రెస్ నాయకులను ప్రజలు తిరగనివ్వరని నిలాదీస్తారని, అడ్డుకుంటారని హెచ్చరించారు.భీమ్‌గల్ పట్టణం లో పాత తహసీల్దార్ ఆఫీస్ స్థలంలో రూ. 3 కోట్లతో 108 దుకాణాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని గత (బి ర్ యస్) ప్రభుత్వంలోనే ప్రారంభించామని, తమ హయాంలోనే రూ. 2 కోట్ల పనులు పూర్తయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీకి శాశ్వత ఆదాయం వచ్చేలా అదే ప్రాంగణంలో మెయిన్ రోడ్డుపై మరో రూ. 3 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి, మొత్తంగా రూ. 7 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ. 90 లక్షల బిల్లులు చెల్లించకపోవడంతో రెండున్నర సంవత్సరాలుగా పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గారి సహకారంతో రూ. 2.10 కోట్లతో మూతపడ్డ భీమ్‌గల్ బస్ డిపోను ఆధునీకరించి,తాము అధికారంలో ఉన్నప్పుడు ఆరు నెలల పాటు విజయవంతంగా నడిపించామని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో బస్ డిపోను పునఃప్రారంభిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, నేటికి ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు.గత ప్రభుత్వంలో తాము భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలో మిగిలిపోయిన సీసీ రోడ్ల కోసం రూ. 10 కోట్లు, ఫంక్షన్ హాల్ కోసం రూ. 1.5 కోట్లు మొత్తంగా రూ. 11.5 కోట్లు మంజూరు చేయించామని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు.మున్సిపల్ ఎన్నికల సమయంలో మంత్రి సీతక్క చేత హడావుడిగా కొబ్బరికాయలు కొట్టించి, కంకర పోయించిన కాంగ్రెస్ నాయకులు,ఆరు నెలలవుతున్నా ఆ రోడ్లను పూర్తి చేయలేదని దుయ్యబట్టారు. బడా భీమ్‌గల్ బ్రిడ్జి, రోడ్డు వరదలకు కొట్టుకుపోయి ఏడాది దాటుతున్నా కనీస మరమ్మతులు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు అద్దం పడుతోందన్నారు.తాము అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేసిన బడ్జెట్ నిధులు అందుబాటులోఉన్నప్పటికీ..మిగిలిన 25 శాతం పనులను కుడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు."ఓడినా గెలిచినా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుంది, ప్రజల కోసమే పోరాడుతుంది" అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ఈ క్రింది డిమాండ్లు చేసారు.జూలై 14 లోగా 100 పడకల ఆసుపత్రి పనులను పూర్తి చేసి ప్రారంభించాలి.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పెండింగ్ బిల్లులు చెల్లించి పనులను నెలరోజుల్లోగా పునఃప్రారంభించాలి.భీమ్‌గల్ బస్ డిపోలో బస్సుల కేటాయింపు, కంట్రోలర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నెలరోజుల్లోగా యథా విధంగా పూర్తి స్థాయిలో నడపాలని డిమాండ్ చేసారు.11.50 కోట్లతో తాము మంజూరు చేసిన అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజి పనులను నెలరోజుల్లోగా పూర్తి చేయాలి. బడా భీమ్‌గల్ బ్రిడ్జి మరమ్మతు పనులను నెల రోజుల్లోగా పూర్తి చేయాలి.

ఈ డిమాండ్లను నెల రోజుల్లోగా పరిష్కరించకుంటే, భీమ్‌గల్ పట్టణ మరియు మండల ప్రజల పక్షాన బీఆర్ఎస్ శ్రేణులను, ప్రజాసంఘాలను కలుపుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉధృతమైన నిరసన కార్యక్రమాలు, ప్రజాపోరాటాలు చేపడతామని, ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీస్తామని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు.

# రాబందుల్లా పీక్కుతింటున్నరు

**సింగరేణిలో మెడికల్‌బోర్డు ఎందుకు పెట్టలే?**
**అనునాయులకు కట్టబెట్టేందుకే సైట్‌విజట్ సర్టిఫికెట్**
**ఎక్సెస్ టెండర్లపై సీబీఐ విచారణ చేపట్టాలి**
**భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపాటు**

**మంచిర్యాల :** సింగరేణి సంస్థను కాంగ్రెస్ పెద్దలు రాబందుల్లా పీక్కుతింటున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ప్రాంతాన్ని సందర్శించిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి హరీశ్‌రావు, టీబీజీకేఎస్‌పై ఇష్టారీతిన మాట్లాడారని, అవన్నీ అబద్ధాలేని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై పనిచేస్తున్నాయని అనడం సిగ్గుచేటన్నారు. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కుమ్మక్కై సింగరేణిని నాశనం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో బొగ్గుబ్లాకులు సింగరేణికే దక్కాలనే ఉద్దేశంతో టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఎవ్వరినీ పనిచేయనీయబోమని తేల్చిచెప్పిన నాయకుడు కేసీఆర్ అని గుర్తుచేశారు. డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెట్టాపట్టాలేసుకొని తిరుగుతూ సింగరేణిలో టెండర్లను పిలిచారని విమర్శించారు. సింగరేణిలో జరుగుతున్న అనేక కుంభకోణాలను కార్మిక క్షేత్రాలకు వచ్చి బయటపెడుతున్నందుకే మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేస్తున్నారని ఆయన తప్పుబట్టారు. నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డును నిర్వహిస్తామని చెప్పి, రెండున్నరేండ్లయినా పెట్టకపోవడమేమిటని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ కార్మిక క్షేత్రంలోకి వస్తే ఆ భయానికే 335 మందికి నియామకపత్రాలు ఇచ్చారని, రెండేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ పత్రాలు ఇచ్చేందుకు నలుగురైదుగురు మంత్రులు వచ్చారని, ఇదేదో ఘనకార్యమైనట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో వేలాదిమందికి ఇచ్చామని, తాము ఏనాడూ ప్రగల్భాలకు పోలేదని గుర్తుచేశారు. మెడికల్ బోర్డు పెట్టకపోగా, గతంలో చేపట్టిన 13వేల పైచిలుకు నియామకాలపై విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తామని విక్రమార్క అనడం దారుణమన్నారు. ఇలా మాట్లాడిన ఆయనకు కార్మికుల ఎదుట నిలబడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. సైట్‌విజిట్ సర్టిఫికెట్ ఎందుకు పెట్టారో చెప్పాలని, బంధువులకు, అనునాయులకు, తమకు సంబంధించిన వారికి పనులు కట్టబెట్టేందుకే ఆ ఆప్షన్ పెట్టారని విమర్శించారు. సీఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోధ కన్‌స్ట్రక్షన్ 13 శాతం ఎక్సెస్ టెండర్ వేసిందని, ఆర్జీ ఓసీ-2లో 5 శాతం, ఎస్సార్పీఓసీ-2లో 8 శాతం, మణుగూరు ఓసీలో 10 శాతం, కేడీకే-3లో 8 శాతం ఎక్సెస్ టెండర్లు వేశారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 2023లో జరిగిన ఓసీ టెండర్లలో 22 శాతం లెస్ టెండర్లు పడ్డాయని గుర్తుచేశారు. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో 1400 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రపోస్ చేశారని, దానికి డీపీఆర్ గానీ,



అక్కడి ప్రభుత్వంతో కొనుగోలు ఒప్పందం గానీ లేదని, పాకిస్తాన్ బార్డర్‌లో పనికిరాని స్థలం ఇస్తే పర్సెంటేజీలు ఇచ్చి కాంట్రాక్టర్లను బతికించేందుకే ఈ పనిచేశారని విమర్శించారు. సింగరేణి లాభాల వాటాను 16 నుంచి 32 శాతం కార్మికులకు పంచిన ఘనత కేసీఆర్‌ది అని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం 2023-24లో లాభా ల వాటా రూ.4,710 కోట్లు వస్తే 33 శాతం ప్రకటించి, రూ.2,289 కోట్లు పంచారని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. 2024-25లో రూ.6,394 కోట్ల లాభాలు వస్తే 34 శాతం వాటా ఇస్తామని ప్రకటించి, కేవలం రూ.2,360 కోట్లు పంచారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇంతకంటే అన్యాయం, అక్రమం ఎక్కడైనా ఉంటుందా అని అన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ అనేది కార్మికుల హక్కు అని భట్టి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, మరి రెండున్నరేండ్లుగా ఏం చేశారని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల విషయంలో కమిటీ వేస్తామని అనడం సిగ్గుచేటన్నారు. మాయమాటలు చెప్పడం కాంగ్రెస్ నాయకులకు అలవాటేనని, కార్మికులకు అన్ని విషయాలూ తెలుసునని, తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**బకాయి విక్రమార్కగా పిలవాలి..**
**-నడిపెల్లి దివాకర్‌రావు**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయడం లేదని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లో బకాయిపడ్డదని, ఆర్థిక మంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కను ఇకనుంచి బకాయి విక్రమార్కగా పిలవాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు వేలకోట్లు, కాలేజీలకు వందల కోట్లు బకాయిలుపడ్డారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి మంచిర్యాలకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పీఎస్సార్‌ను ఆదర్శంగా తీసుకోవాలనడం విడ్డూరంగా ఉందన్నారు. అనేక అక్రమాలు, అరాచకాలు, బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్న ఆయనను ఆదర్శంగా తీసుకోవాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులను తామే చేసినట్లు చెప్పకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.

**బ్యాంకులతో చేసుకున్న ఒప్పందమే..**
**-- మిర్యాల రాజిరెడ్డి**

సింగరేణిలో టీబీజీకేఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో ఎస్సార్పీ-3లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతిచెందారని, వారికి ప్రమాద బీమా అమలు చేసినట్లు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. బ్యాంకులతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా వారి కుటుంబాలకు రూ.40 లక్షల బీమా అందిందన్నారు. ఓసీ-2లో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మృతి చెందితే రూ.కోటి పరిహారం ఇచ్చినట్లు, వాస్తవానికి ఈ ఒప్పందం బ్యాంకులతో సింగరేణి సంస్థ చేసుకున్నదని, దీనిని కాంగ్రెస్ మంత్రులు తామే ఇప్పించామని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.5వేల బోనస్ కూడా టీబీజీకేఎస్ హయాంలో చేసుకున్నదేనని, అయితే ఇంప్లిమెంట్ మాత్రం ఈ ప్రభుత్వ హయాంలో అవుతుందన్నదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో కార్మికుల పిల్లలు ఉద్యోగంలో చేరేందుకు 35 నుంచి 40 ఏండ్లకు పరిమితి పెంచారని, ఇవన్నీ మరిచి తామే చేసినట్లు ఆ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొమురయ్య, పెట్టెం లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు, గోగుల రవీందర్‌రెడ్డి, గాదె సత్యం పాల్గొన్నారు.

## రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్త దాన శిబిరం

మార్కండేయ దేవాలయం ప్రాంగణంలో శిబిరం ఏర్పాటు



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 14** బీబీపేట్ మండల కేంద్రంలో రక్తదాతల దినోత్సవం సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ఒకరి ప్రాణాన్ని కాపాడవచ్చని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒకరి జీవితాన్ని కాపాడ గలిగినవారు అవుతారని పేర్కొన్నారు. ఇట్టి రక్త దాన శిబిరంలో డా. జీవన్, భాస్కర్,, సచిన్ ఆధ్వర్యంలో 60మంది యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయడం జరిగింది. ఇట్టి రక్త దానంలో మొదటగా పాల్గొని రక్త దానం చేసిన 50 మంది యువకులకు స్వచ్ఛందంగా ఎల్మట్ లను పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్,చందుపట్ల విఠల్, అంకలం నరేందర్ , వేణు , మచ్చేందర్ , శ్రీహరి,రమేష్, బాలరాజు, మరియు పద్మశాలి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాని వ్యక్తిపై కేసు నమోదు



**రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామానికి చెందిన తన భర్త జంగిటి నారాయణ సుమారు రెండు నెలల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయిరు. చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెతకగా నారాయణ ఆచూకీ లభించలేదు అని నారాయణ భార్య జంగిటి లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామారెడ్డి ఎస్ఐ పి. రాజశేఖర్ తెలిపారు.

## విద్యాసంస్థల వద్ద పొగాకు ఉత్పత్తులు నిషేధం




**రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామ పరిధిలో పాఠశాలకు వంద మీటర్ల లోపల షాపులలో టొబాకో ప్రొడక్ట్స్ సంబంధించిన పొగాకు పదార్థాలను రూపంలో కూడా అమ్మకూడదని రామారెడ్డి పోలీస్ ఆధ్వర్యంలో వర్తకులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రం అందజేత



**రామారెడ్డి జూన్ 14 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి గ్రామానికి చెందిన బత్తుల రాజ్ కుమార్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించడం జరిగింది. చికిత్స పొందుతున్న బత్తుల రాజ్ కుమార్ కి కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావుతో మాట్లాడి బాధిత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు బాధిత కుటుంబానికి 2.35 లక్షల ఎల్ వో సి మంజూరు చేయడం జరిగింది. మంజూరు చేయబడ్డ ఎల్ఓసి పత్రాన్ని కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి ఎల్ఓసి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఎల్ఓసి మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కు బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ నాయకుడు కళ్లెం రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.